www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
బుధవారం
01-04-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 100
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 7

# సాగునీరు విడుదల చేయాలి

- పొట్ట దశలో పంటలు
- నీటిని విడుదల చేయకుంటే బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకోలు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

2






3

# అంగట్లో సర్కారు భూమి!

## రూ.20 కోట్ల భూమిని మింగిన రెయిన్బో మెడోస్

- రెయిన్బో మెడోస్ పది విల్లాల నిర్మాణం
- సర్వే చేసిన రిపోర్టులు మాయం ?
- రెయిన్బో మెడోస్ మత్తులో అధికారగణం
- అధికారుల గప్‌చుప్ వెనుక ఆంతర్యమేమిటో?
- ఒక్కో విల్లా ఖరీదు రెండు కోట్లపైనే..
- నిలువునా మునిగిన కొనుగోలుదారులు
- మరోచోట అదే తీరు కొనసాగిస్తున్న బిల్డర్లు
- నాలా మూసి బహుళ అంతస్తుల భవనాలు
- పరిశీలనకే పరిమితం.. మార్పు మాత్రం శూన్యం
- తుంగలో తొక్కిన హైడ్రా కమిషనర్ ఆదేశాలు

**విల్లాలు నిర్మించి అడ్డగోలు అమ్మకాలు**

**ఏడీ సర్వేలో ప్రభుత్వ భూమిగా నిర్ధారణ**

కంచె చేను మేసిన చందంగా అక్రమార్కులకు అండగా అధికారులే సహాయ సహకారాలు అందిస్తుంటే కబ్జాలకు అడ్డే లేకుండా పోతుంది...ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వ భూమి సర్వే చేపడితే అందుకు సంబంధించిన సర్వే రిపోర్టులను మాయం చేశారు...ఈ తతంగం వెనుక కబ్జాదారులకు వెన్నుదన్నుగా అధికార యంత్రాంగం అండగా నిలిచిందనే అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. దీంతో పొంతనలేని సమాధానాలతో రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకున్నారు. రూ.20కోట్ల రూపాయల విలువైన భూమిలో అక్రమంగా విల్లాలు కట్టి అమాయక ప్రజలకు విక్రయించి కోట్లు దండుకున్నారు...ఇది సర్కార్ భూమిగా తేటతెల్లం కావడంతో విల్లాలు కొనుగోలు చేసిన బాధితులు లబోదిబోమంటున్నారు..

- అమీన్ పూర్,(సిరిన్యూస్)

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



5

- ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలి
- గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

## హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి

- ద్విచక్ర వాహనాల వల్లే అధిక ప్రమాదాలు
- చేగుంటలో అరైవ్ ఏ లైవ్ కార్యక్రమం – ఉచిత కంటి పరీక్షలు
- జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు

7





# వసూల్ రాజాకు హరీష్ రావును విమర్శించే స్థాయి లేదు!

**కాటా శ్రీనివాస్ గౌడ్‌పై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఘాటు విమర్శలు**

- ఆరోపణలకు కౌంటర్‌గా మైనింగ్, భూముల వివాదాలపై వివరణ
- మంత్రి కుమార్తె వివాహం పేరుతో కోట్ల రూపాయల వసూళ్లు
- పటాన్‌చెరు రాజకీయాల్లో మాటల యుద్ధం తీవ్రం

4

రామచంద్రపురం, మార్చి 31 (సిరి న్యూస్) : బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావును విమర్శించే స్థాయి కాటా శ్రీనివాస్ గౌడ్‌కు లేదని, అభివృద్ధి నినాదం బీఆర్ఎస్‌దైతే, అవినీతి చరిత్ర కాటా శ్రీనివాస్ గౌడ్‌దని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో కాటా శ్రీనివాస్ గౌడ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి కుమార్తె వివాహం పేరుతో కోట్ల రూపాయల వసూళ్లు చేసినది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తే బీఫాంలకు రేట్లు కట్టి అమ్ముకోవడం మీకు అలవాటేనని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గల్లీ గల్లీకి కలెక్షన్ ఏజెంట్లు పెట్టి వసూళ్లు చేస్తున్నది అబద్ధమా అని నిలదీశారు.





# సాగునీరు విడుదల చేయాలి

- పొట్ట దశలో పంటలు
- నీటిని విడుదల చేయకుంటే బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకోలు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కొల్చారం, మార్చి 31, (సిరి న్యూస్)** పంటలు పొట్ట దశలో ఉన్నందున వెంటనే నీటిని విడుదల చేయాలని రైతుల గోడును అర్థం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తుక్కాపూర్ మంజీరా పరివాహ ప్రాంతంలో పంట పొలాలను అలాగే మంజీరా ఎండి పోయిన దృశ్యాలను చూసి ఎమ్మెల్యే చలించిపోయారు. మంజీరా నదిలో చుక్కనీరు లేకపోవడంతో ఎడారి ప్రాంతాన్ని తలపిస్తుంది సింగూరు ప్రాజెక్టు నుండి ఘనాపూర్ ఆయకట్టుకు 0.3 టి యం.సి ల నీటిని విడుదల చేసి సుమారు లక్ష ఎకరాలలో పంటలను కాపాడి ఆదుకోవాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుక్కాపూర్ వాగులో మండల పార్టీ నాయకులతో కలిసి మంజీరా నదిని పరిశీలించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం రైతులకు అవసరనుగుణంగా నీటిని విడుదల చేసి రెండు పంటలు పండించే అవకాశం కల్పించారన్నారు. ఈ రబీ సీజన్లో ప్రభుత్వం సింగూరు నీటిని విడుదలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో రైతులు పంటలు సాగు చేశారన్నారు. తీరా నీరు లేక ఇప్పుడు పంటలు ఎండిపోతున్నాయన్నారు. తాను అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావించడంతో నీటిని విడుదల కోసం జీవో ఈనెల 23వ తేదీన విడుదలైనప్పటికీ నీటిని విడుదల చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నీటి సమస్యను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సీజన్లో సింగూరు నుండి నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే నీటిని విడుదల చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రస్తారకోలు చేపడతామని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కాపురం సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ఉపసర్పంచ్ ఆరే రవీందర్ కొల్చారం మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా, కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ శంకర్ శ్రీనివాస రెడ్డి వెంకట్రాంరెడ్డి ధనరాజ్ గోదావరి సాయిని సిద్ధి రాములు సర్పంచులు పుట్లగళ్ల మోహన్ వినోద్ నాయక్ సిన్నారపు రాజశేఖర్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# తెల్లాపూర్‌లో సమస్యల కుప్ప

- ప్రజావాణిలో ఫిర్యాదు





**రామచంద్రపురం, మార్చి 31, ( సిరి న్యూస్ ):** తెల్లాపూర్ డివిజన్ పరిధిలో ప్రజా సమస్యలు పేరుకుపోతున్నా పరిష్కారం కనిపించక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు, చెత్త పేరుకుపోవడం, రోడ్ల దుస్థితి వంటి సమస్యలతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కాలనీ, కూసుమాంబ బస్తీ కాలనీ, ఇందిరానగర్ ప్రాంతాల్లో నెలలుగా డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతోంది. దీంతో దుర్వాసనలు వ్యాపిస్తూ ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఓఆర్ఆర్‌కు వెళ్లే రోడ్‌తో పాటు కాలనీ అంతర్గత రోడ్లపై చెత్త పేరుకుపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. చెత్త తొలగింపు పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. నల్లగండ్ల రోడ్డునుంచి అంబేద్కర్ కాలనీ వరకు సరైన రోడ్డు లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని తెలిపారు. మరోవైపు గతంలో సమర్పించిన పెన్షన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో అర్హులైన వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యలపై సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, యాదగిరి అధికారులకు ఫిర్యాదు చేశారు. వార్డ్-6లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ GHMC డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం



సమర్పించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతామని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. వార్డ్-6లో పెరుగుతున్న సమస్యలపై అధికారులు వెంటనే దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు




# అంగట్లో సర్కారు భూమి!



### రెయిన్బో మెడోస్ కొత్త నిర్మాణాలకు శ్రీకారం

అనేక అవినీతి, అక్రమాల వివాదాల మధ్య కొట్టుమిట్టాడుతున్న రెయిన్బో మెడోస్ మళ్లీ కొత్త భవనాల ఏర్పాటుకు నాంది పలికింది. రెయిన్బో మెడోస్ అసలు గుట్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటనతో వెలుగులోకి వచ్చింది. అమీన్పూర్ జయలక్ష్మి నగర్ కాలనీ ఆనుకొని శంభుని గుంట నాళాలు, మురుగు నీటి మార్గాలను అక్రమించి నిర్మాణాలు చేపడుతున్నట్టు గుర్తించారు. నిబంధనలు విస్మరించి బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకొని తక్షణమే పనులు నిలిపివేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. అధికారుల హెచ్చరికలు ఉన్నప్పటికీ పనులు నిలిపివేయడంలో అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థంగాని పరిస్థితి.

## రూ.20 కోట్ల భూమిని మింగిన రెయిన్బో మెడోస్

**విల్లాలు నిర్మించి అడ్డగోలు అమ్మకాలు**

**ఏడీ సర్వేలో ప్రభుత్వ భూమిగా నిర్ధారణ**

- రెయిన్బో మెడోస్ పది విల్లాల నిర్మాణం
- సర్వే చేసిన రిపోర్టులు మాయం ?
- రెయిన్బో మెడోస్ మత్తులో అధికారగణం
- అధికారుల గప్‌చుప్ వెనుక ఆంతర్యమేమిటో ?
- ఒక్కో విల్లా ఖరీదు రెండు కోట్లపైనే..
- నిలువునా మునిగిన కొనుగోలుదారులు
- మరోచోట అదే తీరు కొనసాగిస్తున్న బిల్డర్లు
- నాలా మూసి బహుళ అంతస్తుల భవనాలు
- పరిశీలనకే పరిమితం.. మార్పు మాత్రం శూన్యం
- తుంగలో తొక్కిన హైడ్రా కమిషనర్ ఆదేశాలు





**అమీన్ పూర్, మార్చి 31 (సిరిన్యూస్)** పటాన్ చేరు నియోజకవర్గం అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని కిష్టారెడ్డిపేట్ గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 198, 204, 208,210 లో రెయిన్బో మెడోస్ డెవలపర్స్ అక్రమంగా చొరపడి విల్లాలు కట్టి అమాయకులకు అమ్మివేశారు. ఈ విషయం అవకతవకల పైన గత కొన్ని రోజుల నుండి జిల్లా కలెక్టర్ కు, మండల రెవెన్యూ అధికారులకు, జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదులు చేయడంతో అధికారులు స్పందించారు. సర్వే నిర్వహించగా ప్రభుత్వ భూముల్లో పది విల్లాలు ఉన్నట్లు సర్వే రిపోర్టులో తేలడంతో సర్వే రిపోర్టు ఆధారంగా ఆ విల్లాలను కూల్చివేసే సమయంలో రాజకీయ నాయకుల అండదండలతో సర్వే రిపోర్ట్ మాయం చేసి రెయిన్బో చర్చ ఊసే లేకుండా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే విచిత్రంగా సర్వే రిపోర్టుల గురించి స్థానిక అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ జిల్లా సర్వే ఏడీ కార్యాలయం నుండి రిపోర్టులు అప్పగించలేదని పొంతన లేని సమాధానం చెప్పి రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.

### మోసపోయిన బాధితులు...

హెచ్ఎండిఎ లే ఔట్ అని చెప్పడంతో వేరే ఆలోచించకుండా కొనుగోలు చేసిన బాధితులు మనోవేదనకు గురయ్యారు. అమాయక ప్రజలను చూసి మభ్యపెట్టి ప్లాట్లు, ఇల్లు అమ్మకాల వ్యాపారం చేస్తున్న రెయిన్బో మెడోస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు మండిపడ్డారు. సరైన అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగించినా కళ్ళు అప్పగించి చూసిన అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్టు బాధితులు ఆరోపించారు. బై నంబర్ల పేరిట పత్రాలు సృష్టించి అమాయకులకు అమ్మి డబ్బులు దండుకుంటున్న బిల్డర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఐదు నెలలు గడుస్తున్నా సర్వే రిపోర్ట్ ఇంకా ఇవ్వకపోవడంపై అధికారులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపిస్తున్నారు.

### మండల తహసిల్దార్ వివరణ కోరగా..

సర్వే నంబర్లు 208, 210లో ప్రభుత్వ భూములు ఉన్నట్లు జిల్లా సర్వే శాఖ ఏడీ తేల్చి చెప్పారు. ఈ రెండు సర్వే నంబర్లో కలిసి 10 విల్లాలు రెయిన్బో మెడోస్ యాజమాన్యం నిర్మించారు. పూర్తి వివరాలతో పై అధికారులకు నివేదిక సమర్పించాం.

### జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారా ?

పేదవాడు 60 గజాల్లో అన్ని పర్మిషన్ లు తీసుకొని ఇల్లు నిర్మిస్తుంటే అధికారులు వెంటనే వాలిపోయి తక్షణమే చర్యలు తీసుకొని కూల్చివేతలు చేపడుతారని, రెయిన్బో సంస్థ యాజమాన్యం సుమారుగా పది విల్లాలు ప్రభుత్వ భూముల్లో నిర్మించి అమాయకులకు అమ్మి డబ్బులు దండుకుంటున్నా అధికారులు కళ్ళు మూసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మామూళ్ళకు తలొగ్గి అధికారులు వారికి అండగా నిలుస్తున్నారని విమర్శించారు. ఒక్కొక్క విల్లా సుమారుగా రెండు కోట్ల పైచిలుకు ఉండగా సుమారుగా 20 కోట్ల ప్రాపర్టీని కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకున్నా గానీ జిల్లా యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో అధికారులపై ఉన్న కాస్త నమ్మకం పోయిందని స్థానికులు విమర్శిస్తున్నారు.





# వసూల్ రాజాకు హరీష్ రావును విమర్శించే స్థాయి లేదు!

- కాటా శ్రీనివాస్ గౌడ్‌పై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఘాటు విమర్శలు
- ఆరోపణలకు కౌంటర్‌గా మైనింగ్, భూముల వివాదాలపై వివరణ
- మంత్రి కుమార్తె వివాహం పేరుతో కోట్ల రూపాయల వసూళ్లు
- పటాన్‌చెరు రాజకీయాల్లో మాటల యుద్ధం తీవ్రం



**రామచంద్రపురం, మార్చి 31 (సిరి న్యూస్) :** బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావును విమర్శించే స్థాయి కాటా శ్రీనివాస్ గౌడ్‌కు లేదని, అభివృద్ధి నినాదం బీఆర్‌ఎస్‌దైతే, అవినీతి చరిత్ర కాటా శ్రీనివాస్ గౌడ్‌దని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో కాటా శ్రీనివాస్ గౌడ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి కుమార్తె వివాహం పేరుతో కోట్ల రూపాయల వసూళ్లు చేసినది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తే బీఫాంలకు రేట్లు కట్టి అమ్ముకోవడం మీకు అలవాటేనని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గల్లీ గల్లీకి కలెక్షన్ ఏజెంట్లు పెట్టి వసూళ్లు చేస్తున్నది అబద్ధమా అని నిలదీశారు. స్వార్థం కోసం సొంత కుటుంబాన్నే ద్రోహం చేసిన చరిత్ర కాటాదేనని విమర్శించిన మహిపాల్ రెడ్డి, తన స్వార్థం కోసం కన్న తల్లిని సైతం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కించిన ఘటన ప్రజలు మర్చిపోలేదన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అమ్ముకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. అమీన్పూర్ సర్పంచ్‌గా ప్రజలు నమ్మి గెలిపిస్తే రెండేళ్లలోనే రిమూవ్ అయ్యావని గుర్తుచేశారు. ఒక సర్పంచ్ పదవిని పూర్తి కాలం నిర్వహించలేని అసమర్థుడు ప్రజలకు ఏమి చేస్తాడని విమర్శించారు. ఎన్నికలు వస్తే నీకు పండగే అంటూ బీఫాంల విక్రయాలు, వసూళ్ల ఆరోపణలు చేశారు. గత రెండున్నర సంవత్సరాల్లో నీ వసూళ్ల చిట్టా విప్పమంటావా అంటూ సవాల్ విసిరారు. ప్రజల్ని మోసం చేసి రాజకీయాలు చేయడం మీకు అలవాటేనని విమర్శించారు. ప్రజల కోసం వందల ఎకరాలు అమ్ముకున్న చరిత్ర తనదేనని పేర్కొన్న మహిపాల్ రెడ్డి, తాను గజం భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే బహిరంగ విచారణకు సిద్ధమని స్పష్టం చేశారు.

## మైనింగ్ కేసులు రాజకీయ కక్షతోనే..

మైనింగ్ కేసులపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పూర్తి వివరణ ఇచ్చారు. 2012లో పటాన్‌చెరు మండల పరిధిలోని లకడారం గ్రామ సర్వే నంబర్ 738లో "సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లై" పేరిట 15 సంవత్సరాల లీజుతో క్వారీ ప్రారంభించామని తెలిపారు. అప్పటికే జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ సంస్థ మైనింగ్ చేసిన విషయాన్ని అధికారులకు తెలియజేశామని చెప్పారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024లో రాజకీయ కక్షతో క్వారీని సీజ్ చేశారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 520 క్రషర్ క్వారీలకు నోటీసులు జారీ చేశారని తెలిపారు. ఎమ్మెల్యే సోదరుడి క్వారీ అన్న కారణంతో ప్రతినిధులు లేకుండా అడ్డగోలుగా సర్వే నిర్వహించి రూ.300 కోట్ల జరిమానా విధించారని విమర్శించారు. హైకోర్టు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రీసర్వే చేయాలని ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని, దాని వెనక రాజకీయ ఒత్తిడులు ఉన్నాయని ఆరోపించారు.

## పోచారం భూములపై స్పష్టత ఇచ్చిన ఎమ్మెల్యే...

పటాన్‌చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం సర్వే నంబర్ 62లో గల 5 ఎకరాల భూమిపై కూడా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వివరణ ఇచ్చారు. 1974లో వెంకటేశ్వర్లు అనే స్వాతంత్ర సమరయోధుడికి ప్రభుత్వం ఈ భూమిని కేటాయించిందన్నారు. 1997లో వెంకటేశ్వరరావు ఈ ఐదు ఎకరాలను శంకర్ లాల్‌కు విక్రయించగా, 1998 నుంచి శంకర్ లాల్ వివిధ వ్యక్తులకు విక్రయించారని తెలిపారు. ఈ భూమికి తమకు గాని, తమ కుటుంబ సభ్యులకు గాని ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ అంశంపై వివాదాస్పద ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలతో పటాన్‌చెరు రాజకీయాల్లో మాటల యుద్ధం మరింత వేడెక్కింది. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీ రూ.24.43 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం



**రామాయంపేట, మార్చి 31 (సిరి న్యూస్)** ః రామాయంపేట పురపాలక సంఘం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారీ బడ్జెట్‌ను ప్రకటించింది. మంగళవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. 2026-27 సంవత్సరానికి గాను అంచనా ఆదాయం, వ్యయాలతో పాటు 2025-26 సవరించిన బడ్జెట్‌ను సభ ముందు ఉంచారు

### బడ్జెట్ ముఖ్యాంశాలు:

రామాయంపేట పురపాలక సంఘం మొత్తం రూ. 24,43,52,000 (24.43 కోట్లు) అంచనా ఆదాయంతో బడ్జెట్‌ను రూపొందించగా, దాదాపు అంతే స్థాయిలో రూ. 24,43,01,000 వ్యయం అవుతుందని అంచనా వేశారు.

### సాధారణ ఆదాయం:

పన్నుల ద్వారా రూ. 297 లక్షలు, పన్నేతర మార్గాల ద్వారా రూ. 304.52 లక్షలు కలిపి మొత్తం రూ. 601.52 లక్షల ఆదాయం సమకూరుతుందని అంచనా.

### గ్రాంట్ల రూపంలో:

ప్రభుత్వం నుంచి వివిధ గ్రాంట్ల ద్వారా రూ. 18.37 కోట్ల ఆదాయం రానుంది. అదే మొత్తాన్ని అభివృద్ధి పనుల కోసం వెచ్చించనున్నారు.

### గ్రీన్ బడ్జెట్:

పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, 10 శాతం నిధులను అంటే రూ. 60.15 లక్షలను గ్రీన్ బడ్జెట్ కోసం కేటాయించారు.

### వార్డుల అభివృద్ధి:

పట్టణంలోని వార్డుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ. 37 లక్షల సాధారణ నిధులను కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు.

### వ్యయ వివరాలు:

మున్సిపాలిటీ నిర్వహణలో భాగంగా ఛార్జ్డ వ్యయం కింద రూ. 349.51 లక్షలు, ఇంజనీరింగ్ మరియు సాధారణ పరిపాలన కోసం రూ. 121.61 లక్షలు, అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 123.25 లక్షలు వెచ్చించనున్నారు.

పట్టణ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు చైర్ పర్సన్ గజవాడ లావణ్య పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం మరియు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్‌తో పాటు మున్సిపల్ మేనేజర్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.






# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



- **ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలి**
- **గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ ప్రతినిధి,మార్చి31(సిరి న్యూస్)** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు.గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి వినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు,తహాశీల్దార్, ఎంపిడిఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని ఆమె తెలిపారు.







## తూప్రాన్ పెద్ద చెరువు కట్టపై

# వెలసిన అంజన్న!

**తూప్రాన్ మార్చ్ 31 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తి వాతావరణంతో మంగళ వారం రోజు నుండి కళకళలాడుతోంది. స్వయంభు వుగా వెలసిన ఈ పవిత్ర క్షేత్రం ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా వైభవంగా ఉత్సవాలను మంగళవారం గణపతి పూజ, పుణ్యాహవాచనము, అఖండ దీపారా ధన, అంకురార్పణం, గురు చరిత్ర పారాయణము, సుందరకాండ, మన్యు పాశుపదం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలతో మూడు రోజుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ పురోహితులు సలాక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఆధ్యాత్మిక కాంతిని విరజిమ్మేలా తీర్చిదిద్దుతున్నారు. భక్తులు దర్శనార్థం పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ఆలయం పరిస రాలు ఆధ్యాత్మిక చైతన్యంతో నిండిపోయాయి. భక్తిశ్ర ద్ధలతో ప్రారంభమైన కార్యక్రమాలు హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఆలయ పురోహితులు హనుమాన్ మలదరణ గురుస్వామి సలాక ఆత్రేయ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచ నాలు అందించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా తూప్రాన్ వాస్తవ్యులు ఆలయ పురోహితులు గురు స్వామి ఆత్రేయ శర్మ సమక్షంలో హనుమాన్ మాలధా రణ స్వాములకు, భక్తులకు మహా అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరిస్తారు. ఈ సందర్భంగా గురుస్వా ములు సలాక ఆత్రేయ శర్మ మాట్లాడుతూ తూప్రాన్ చెరువు కట్ట హనుమాన్ పిలుస్తే పలికే కొంగు బంగారం అని పూజారి అన్నారు. గురువారం హనుమాన్ జయంతి రోజున హనుమతు మన్నుపా శుపదం, సింధూరం, లక్ష పత్ర పూజ, లక్ష పుష్పార్చన, గణపతి పంచాయతన దేవాలయంలో ఉన్న అమ్మవా రికి ఉడిపియ్యము కుంకుమార్చన, యతివార మాధవ నంద సరస్వతి స్వామి వారి పాదపూజ, అనుగ్రహ భూషణ ఉదయము 9 గంటల నుండి 11 గంటల వరకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు తీర్థ ప్రసాద వితరణ అన్నదానం మాల విరమణ జరు పబడునని తెలిపారు.

**ఆలయ విశిష్టత...**

చెరువుకట్టపై వెలసిన ఈ వీరాంజనేయ స్వామి ఆలయం ఎన్నో ఏళ్లుగా భక్తులకు ఆధ్యాత్మిక నిలయంగా నిలుస్తోంది. నిత్య పూజలు, ప్రత్యేక ఉత్స వాలతో ఈ ఆలయం ప్రాంతంలో దివ్య క్షేత్రంగా పేరు గాంచింది. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని స్థానిక ప్రముఖులు హామీ ఇచ్చారు. మార్చి 31వ తేదీ మంగళవారం నుండి ఏప్రిల్ 2వ తేదీ గురువారం వరకు హనుమాన్ జయంతి ఉత్సవాలు, గణపతి పంచాయతన, శ్రీ సత్య నారాయణ స్వామి, శ్రీ శనీశ్వర స్వాముల నవగ్రహ వార్షికోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు శ్రీ సలాక ఆత్రేయ శర్మ తెలిపారు. ఈ పుణ్య కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని ఆహ్వానించారు. పెద్ద చెరువు కట్ట హనుమాన్ గుడి తూప్రాన్ హనుమాన్ మాలధారణ విరమణ క్షేత్రములో స్వర్గీయ సలాక శ్రీనివాస్ శర్మ ఆశీస్సులతో భక్తి, సేవ, సంప్రదాయం కలిసిన ఈ దివ్యక్షేత్రం హనుమాన్ జయంతి సందర్భంగా మరింత ఆధ్యాత్మిక ప్రకాశాన్ని విరజిమ్ముతోంది. ఆలయ ధర్మకర్త సలాక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో శృంగేరి పీఠాధీశ్వరులు జగద్గురు శంకరాచార్యులు, భారతి తీర్థమహా స్వామి వారి దివ్య ఆశీస్సులతో విధుశేఖర భారతి స్వామి దివ్య ఆశీస్సులతో కృష్ణానంద సరస్వతీ స్వామి వారి కరక మలములచే ప్రతిష్ఠించబడిన గణపతి, పంచాయతన, సత్యనారాయణ స్వామి, శనీశ్వర స్వాముల 28వ వార్షి కోత్సవ బ్రహ్మోత్సవములు ఘనంగా నిర్వహించడానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 2వ తేదీ గురువారం ఉదయం హనుమత్ మన్యుపాశుపతం, సింధూరం, లక్షపత్ర పూజ, లక్ష పుష్పార్చన, గణపతి పంచాయతన దేవాలయంలో అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన, అనంతరం శ్రీశ్రీశ్రీ యతివర మాధవానంద సరస్వతి స్వామి వారి పాదపూజ, అనుగ్రహ భాషణ ప్రవచనం, మరియు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు, తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం, మాల విరమణ జరుపబడునని ఆలయ ధర్మకర్త గురుస్వామి సలాక ఆత్రేయ శర్మ తెలిపారు.

## ఉద్యోగి చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



**మెదక్ ప్రతినిధి, మార్చి31(సిరి న్యూస్)**(ఉద్యోగులు విధి నిర్వహణలో అంకి తభావంతో చేసిన సేవలే తమకు గుర్తింపుని స్తాయని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్ లో పశుసంవర్ధక శాఖలో విలేజ్ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా 29సంవ త్సరాలు సేవలు అందించి ఉద్యోగ విరమణ గావిస్తున్న కోటాల హరి శంకర్ అభినందన సభ కార్యక్రమంలో మాట్లాడారు. వెటర్నరీ ఉద్యోగులు నోరులేని మూగజీవాల సంరక్షణ బాధ్యతగా విధులు నిర్వహిస్తూ గ్రామంలోని రైతుల ప్రజల ఆదరాభిమానాలు పొందుతు న్నారని వారి సేవలను కొనియాడారు అనం తరం జిల్లా వెటర్నరీ అధికారి వెంకటయ్య టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి హరిశంకర్ దంపతులను శాలువా పూలమాలతో సత్కరించారు. టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు యండి ఫజులుద్దీన్, కోటి రఘునాథరావు, సంయుక్త కార్యదర్శి శివాజీ, వెటర్నరీ అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శులు బిస గోపాల్, లింగమూర్తి, టీఎన్జీవో ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, వెటర్నరీ డాక్టర్లు రేఖ, కావ్య, సుదర్శన్, చెన్నయ్య తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు(డబ్బా కల్లు)పై చర్యలేవి

- సర్పంచ్ తార్య నాయక్ ఆగ్రహం
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి



**రామాయంపేట, మార్చి 31 (సిరి న్యూస్)** రామాయంపేట మండలంలోని గ్రామాల్లో విచ్చలవిడిగా సాగుతున్న కల్తీకల్లు విక్రయాలు సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ,కల్తీకల్లుకు బానిసలై ఎంతోమంది అనారోగ్యం పాలుకావడమే కాకుండా, ప్రమాదాల బారిన పడి కుటుంబాలు వీధిన పడుతున్నాయని పర్వతాపూర్ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు కాత్రోత్ తార్య నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కిషన్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని లాక్యా తండాకు చెందిన బానోతు రాములు నాయక్ కల్తీకల్లు సేవించి, మత్తులో రోడ్డు ప్రమాదానికి గురయ్యారనీ, ప్రస్తుతం ఆయన తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారనీ సర్పంచ్ వివరించారు. కల్తీకల్లు మహమ్మారి వల్ల ఎంతోమంది యువత ప్రాణాలు కోల్పోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో కల్తీకల్లు విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయనీ, అధికారులు ఎంత మాత్రం పట్టించుకో వడం లేదనీ, కల్తీకల్లు విక్రయాలపై ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటం లేదని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ అక్రమ దందా సాగుతోందని తార్య నాయక్ మండిపడ్డారు. యువత ఈ వ్యసనానికి బానిసలై అకాల మరణం చెందడం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా చితికిపోతున్నాయని పేర్కొన్నారు. "కల్తీకల్లు వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతోందన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని సర్పంచ్ తార్య నాయక్ హెచ్చరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని మండలం లోని గ్రామాల్లో తనిఖీలు చేపట్టాలని, కల్తీకల్లు తయారీదారులపై మరియు విక్రయ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత కుటుంబాలతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## సీసీ రోడ్డుపై ఎత్తైన మ్యాన్ హోల్

- వాహనదారులకు ఇబ్బందులు



**గుమ్మడిదల, మార్చి 31( సిరి న్యూస్) :** గుమ్మడిదల పురపాలక సంఘం కేంద్రంలో సీసీ రోడ్డుపై ఎత్తుగా ఏర్పాటు చేసిన మ్యాన్ హోల్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 11వ మరియు 12వ వార్డుల మధ్య ఉన్న రోడ్డుపై నాళాలు వదిలే ప్రదేశాన్ని సీసీ రోడ్డుకంటే ఎక్కువ ఎత్తులో నిర్మించడంతో ఈ సమస్య నెలకొంది. ఈ ఎత్తైన నిర్మాణం వల్ల ద్విచక్ర వాహనదారులు రాత్రి సమయంలో గుర్తించ లేక ఢీకొని కిందపడిన ఘటనలు చోటుచేసు కున్నాయి. అలాగే కార్ల క్రింది భాగాలు కూడా తగిలి నష్టం వాటిల్లుతున్నట్లు స్థానికులు తెలిపారు. ప్రజల రాకపోకలకు ప్రధాన మార్గంగా ఉన్న ఈ రోడ్డుపై ఇలాంటి లోపాలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతానికి కొద్ది దూరంలోనే కల్లు దుకాణం



కూడా ఉంది. వెంటనే స్పందించి సీసీ రోడ్డును సరైన లెవెల్‌లో సరిచేసి వాహనదా రులకు ఇబ్బందులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను వార్డు ప్రజలు కోరుతున్నారు.

# హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి



- ద్విచక్ర వాహనాల వల్లే అధిక ప్రమాదాలు
- చేగుంటలో అరైవ్ ఏ లైవ్ కార్యక్రమం – ఉచిత కంటి పరీక్షలు
- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

**రామాయంపేట, (చేగుంట) మార్చి 31 (సిరి న్యూస్)** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మెదక్ జిల్లా చేగుంట పోలీస్ స్టేషన్‌లో అరైవ్ ఏ లైవ్ కార్యక్రమం లో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు అధికంగా గురవుతున్నారని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రైడర్‌తో పాటు పిలియన్ కూడా ఐ ఎస్ ఐ ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు కేవలం గణాంకాలు కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం బాధ, కన్నీరు దాగి ఉంటుందని అన్నారు. నిర్లక్ష్యం, అసావధానం కారణంగా ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం నేరమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అలాగే అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని తెలిపారు. చివరగా, ప్రమాదాలు విధి కాదని మన నిర్లక్ష్య ఫలితమేనని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి తమ కుటుంబాలను రక్షించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. తూప్రాన్ డియస్పీ నరేందర్ గౌడ్, సిఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# నేడు రామాయంపేటలో అయ్యప్ప స్వామి జయంతి ఉత్సవాలు







**రామాయంపేట, మార్చి 31(సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి జన్మదిన జయంతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు, గురుస్వామి పల్లె జితేందర్ గౌడ్, ఆలయ ప్రధాన పూజారి కపిల్ శర్మ తెలిపారు. మంగళవారం రోజున వారు మాట్లాడుతూఏప్రిల్ 1వ తేదీ బుధవారం ఉత్తర నక్షత్రం పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం 5:30 గంటలకు దేవాలయాన్ని దీపాలతో అలంకరించడంతో వేడుకలు ప్రారంభమవుతాయని, అనంతరం సాయంత్రం 6:00 గంటలకు గణపతి పూజ, హోమం నిర్వహిస్తారని పేర్కొన్నారు. రాత్రి 7:00 గంటలకు స్వామివారికి పుష్పాభిషేకం, మాత స్వాములచే లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, ఆభరణాలు, స్వర్ణ కిరీటంతో ఆలయ ప్రాంగణంలో బాజా భజంత్రీల నడుమ ఊరేగింపు జరుపుతారన్నారు. రాత్రి 8:00 గంటలకు ప్రధాన ఘట్టమైన స్వామివారి పట్టాభిషేకము, స్వర్ణ కిరీట ధారణ కార్యక్రమం వేడుకగా సాగుతుందని తెలిపారు. అనంతరం రాత్రి 8:30 గంటల నుండి భజన, కలశములతో పడిపూజ నిర్వహిస్తారని పేర్కొన్నారు. రాత్రి 9:30 గంటలకు రామాయంపేట మున్సిపల్ ఛైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గారిచే పదునెట్టాంబడి కార్యక్రమం జరుగనుందన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని, ఈ వేడుకల్లో భక్తులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని జితేందర్ గౌడ్ , కపిల్ శర్మ కోరారు.

# జిల్లాలో 30,30(ఎ)పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావ్



**మెదక్ ప్రతినిధి, మార్చి31(సిరి న్యూస్)** మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఏప్రిల్ 01 నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ - 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని అయన తెలిపారు. ప్రజలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆరవ వార్షికోత్సవాలు



**నర్సాపూర్ మార్చి 31 (సిరి న్యూస్)** నర్సాపూర్ పట్టణంలో సునీతా రెడ్డి కాలనీలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆరవ వార్షికోత్సవాలు కౌన్సిలర్ అంతారం సుధీర్ గౌడ్, షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు స్వయంగా ఎమ్మెల్యే భోజనం వడ్డించడం జరిగింది ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.. కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు

# తాగునీటి సమస్య పరిష్కారం కోసం చర్యలు





**రామాయంపేట, మార్చి 31 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో తాజాగా శనివారం తా గునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా చర్యలు చేపట్టారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ బీసీ కాలనీ లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం బోరుబావి తవ్వించారు. మోటార్ బిగించి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. వేసవి కాలంలో మున్సిపాలిటీలో ఎలాంటి త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, నాల్గవ వార్డు కౌన్సిలర్ బైరం స్వప్న కుమార్, 11వ వార్డు కౌన్సిలర్ దాకి శ్యామల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరంకుమార్ పాల్గొన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.